క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ

నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వర నగర్‌లోగల అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీక మాసం బుధవారం నేపథ్యంలో విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునే స్వామివారికి పంచామృత అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం నిత్యాన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రి సమయంలో ఆలయంలోని 18 మెట్ల ఏకశిల వద్ద కేరళ సాంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

పంచారామాల దర్శనానికి ప్రత్యేక బస్సులు

కంచికచర్ల : కార్తీకమాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని పంచారామాలను ఒకేరోజులో దర్శించుకునేందుకు ఈనెల 30వతేదీ నుంచి జగ్గయ్యపేట ఆర్టీసీ బస్‌డిపో ద్వారా ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు పంచారామ బస్సు సర్వీసుల ఇన్‌చార్జి ఎల్.రామకృష్ణ బుధవారం తెలిపారు. పంచారామాలైన అమరరామం(అమరావతి), సోమరామం(భీమవరం), క్షీరారామం(పాలకొల్లు), ద్రాక్షారామం(ద్రాక్షారామం), కుమార భీమేశ్వరం(సామర్లపోట) ఒకేరోజులో దర్శించుకునే భక్తులకు ఈ బస్సులు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. 36మంది ఒక గ్రూప్‌గా ఏర్పాటైతే వారి కోసం ప్రత్యేకంగా బస్సును ఏర్పాటు చేస్తామన్నారు. శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకునే అయ్యప్ప మలాధారుల కోసం కూడా ప్రత్యేక యాత్ర బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇతర వివరాల కోసం సెల్‌నంబరు 85003 69808ను సంప్రదించాలని రామకృష్ణ సూచించారు.

రూ.30వేలు ఆర్థిక సాయం




ముప్పలూరు(కంచికచర్ల) : టాటా ఏఐఏ జీవిత బీమా కంపెనీ సభ్యులు దాతృత్వంతో బాధితులను ఆర్థికంగా ఆదుకోవడం అభినందనీయమని నందిగామ రూరల్ సీఐ ఐవీ నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. ముప్పలూరు గ్రామానికి చెందిన కొంగర నాగరాజు(42) ఇటీవల మున్నేటిలో ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన మృతదేహాన్ని చూసిన వెంటనే తల్లి కస్తూరి మృతిచెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో టాటా ఏఐఏ బీమా కంపెనీ సభ్యులు అందించిన రూ.30వేలను సీఐ నాగేంద్రకుమార్ బుధవారం నాగరాజు కుమార్తెలు శ్రీప్రియ, శ్రీనిజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ పీవీఎస్ సుబ్రహ్మణ్యం, సర్పంచి కొంగర మురళి, టాటా కంపెనీ సభ్యులు ఎస్‌బీఏ బి.రాజశేఖర్, బిజినెస్ అసోసియేట్ జీవీ ప్రసాద్, కేవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ అధినేత కేవీ కృష్ణారావు, మహర్షి ఒకేషనల్ కాలేజీ కరస్పాండెంట్ షేక్ ఖాశీం, జిల్లెలమూడి మురళీమోహన్, అశ్విని, షేక్ ఇస్మాయేల్, దొడ్డా ప్రవీణ్, రమాశ్రీ, చైతన్య, గుదే హర్షిత్ పాల్గొన్నారు.

ఈవో సురేష్ బాధ్యతల స్వీకరణ



నందిగామ: మండలంలోని అంబారుపేట గ్రామంలోగల శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ఈవోగా కంచర్ల సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ ఆలోకం శ్రీనివాసరావు నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను ఘనంగా సత్కరించారు.

వలంటీర్లకు శిక్షణ



నందిగామ: ఆడుదాం ఆంధ్రా నిర్వహణకు సంబంధించి మండలంలోని లింగాలపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో వలంటీర్లకు బుధవారం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆళ్ళ రాంబాబు మాట్లాడుతూ డిసెంబర్ 15 నుంచి సచివాలయం స్థాయిలో జరిగే కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడలు జరగనున్నాయన్నారు. 15ఏళ్ల పైబడిన యువతి, యువకులకు ఈ పోటీలు నిర్వహిస్తారన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఆయా క్రీడల నిర్వహణ, నియమ నిబంధనలపై వలంటీర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, జ్యోతి పాల్గొన్నారు.

చేసిన మేలు చూసి ఆదరించండి



జుజ్జూరులో మాట్లాడుతున్న నందిగామ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కేతవీరునిపాడులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్



జగ్గయ్యపేటలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జుజ్జూరు(వీరులపాడు): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గతఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చారని, చేసిన మేలు చూసి జగనన్నకు మరోసారి అందరూ అండగా ఉండాలని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పిలుపునిచ్చారు. మండలంలోని జుజ్జూరు-1 సచివాలయం పరిధిలో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ నూటికి నూరు శాతం ప్రజలకు మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను సమర్థవంతంగా అమలుచేయడం ద్వారా చెప్పాడంటే..చేస్తాడనేలా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మీకు మంచి జరిగిందని భావిస్తేనే రానున్న ఎన్నికల్లో మరోసారి ఓట్లేసి మద్దతు పలకాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, ఏఎంసీ చైర్‌పర్సన్ కోటేరు మల్లేశ్వరి, పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, సర్పంచ్ రమావత్ రాము, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, వైస్ ఎంపీపీ షేక్ నాగుల్‌మీరా, ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, నాయకులు పూలా పుల్లయ్య, తమ్మిశెట్టి కొండలరావు, రమావత్ రాము, ఎంపీడీవో అరుంధతీదేవి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

లింగగూడెంలో...

లింగగూడెం(పెనుగంచిప్రోలు): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి కొనియాడారు. మండలంలోని లింగగూడెంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు అధ్యక్షత వహించగా, నాయకులు ముందుగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు జగనన్న పాలనలో చేకూరిన లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నందున వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం అయ్యేలా రానున్న ఎన్నికల్లో అందరూ వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బరిగెల మంగమ్మ, ఎంపీటీసీ సభ్యులు బరిగెల వెంకట్రామయ్య, ఉపసర్పంచ్ బి.వెంకటరెడ్డి, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, గ్రామ నాయకులు ఏనుగుల ధర్మారెడ్డి, రాంబాబు, బెజవాడ శ్రీనివాసరావు, దేరంగుల శ్రీనివాసరావు, తమ్మిశెట్టి సోమయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

చిల్లకల్లు(జగ్గయ్యపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశంలోనే అందరికీ ఆదర్శప్రాయంగా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామంలోని సచివాలయం-1 పరిధిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రధాన వీధిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలన సాగించడమే కాకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సయ్యద్ షాబుద్దిన్, నాయకులు సంపత విజిత, దొంగల జానకిరామయ్య, ముత్తినేని రమేష్, బుల్లెయ్య, సుంకర వేణుమోహనరావు, కటారు శ్రీను, ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రావుల వెంకటేశ్వరరావు, హుస్సేన్ పాల్గొన్నారు.

రామిరెడ్డిపల్లిలో..

నందిగామ:పేదల అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని రామిరెడ్డిపల్లి సహకార సంఘ అధ్యక్షులు లగడపాటి వీరయ్య పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలంలోని రామిరెడ్డిపల్లిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రామిరెడ్డిపల్లి గ్రామస్తులకు ఆయా సంక్షేమ పథకాల ద్వారా రూ.21 కోట్లమేర లబ్ధి చేకూరిందని వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని 13,14వవార్డులకు సంబంధించి 8వ సచివాలయం పరిధిలో రంగస్వామి బజారులో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఆయా పథకాల ద్వారా వార్డు ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ రెండు వార్డుల ప్రజలకు ఈ నాలుగున్నరేళ్లలో రూ.19కోట్ల మేర లబ్ధి చేకూరిందని తెలిపారు. గతంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని జగ్గయ్యపేట, నేడు ఎమ్మెల్యే ఉదయభాను కృషితో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేని టీడీపీ వారు కోర్టుల్లో కేసులు వేస్తూ అడుగడుగున ఆటంకాలు కల్పిస్తున్నారని, ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు. పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, కౌన్సిలర్ కాటగాని నరసింహారావు మాట్లాడుతూ సీఎం జగనన్న నాలుగున్నరేళ్ల పాలనకు, గతంలో చంద్రబాబు పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకుమల్లి రాంబాబు, పట్టణ మహిళా విభాగం, ఎస్టీ విభాగాల అధ్యక్షులు మునిని రాజ్యలక్ష్మి, బద్దూనాయక్, సచివాలయ కన్వీనర్ ఏసుపోగు కృపారావు, నాగలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ గొల్లపూడి ముక్తేశ్వరరావు, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మునిహీరా, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి ఉప్పెల్లి అఖిల్ పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో...

గొట్టుముక్కల(కంచికచర్ల) : రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని గొట్టుముక్కల గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నింటిని అవినీతికి తావులేకుండా నెరవేర్చామని తెలిపారు. నాలుగున్నరేళ్లుగా గొట్టుముక్కల గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు నవరత్నాల పథకాల ద్వారా రూ. 31కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. మరోసారి జగనన్నను సీఎంగా చేసుకోవాలని, తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, ఎంపీటీసీ సభ్యులు గుదే సరస్వతి, వైఎస్సార్‌సీపీ మండలకన్వీనర్ నన్నపనేని నరసింహారావు, మాజీ సర్పంచి గుదే రంగారావు, నాయకులు గుదే చిన్నా, గుదే అక్కారావు, మంగలపూడి కోటిబాబు, మంగలపూడి సన్నీ, తంగెళ్లమూడి రామారావు పాల్గొన్నారు.



గొట్టుముక్కలలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు



రామిరెడ్డిపల్లిలో ..



చిల్లకల్లులో ..



లింగగూడెంలో..

వైద్యరంగంలో సువర్ణాధ్యాయం

నందిగామ టౌన్: నిరుపేదలకు వైద్యం దూరం, భారం కాకూడనే లక్ష్యంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంలో సుమారు 2600లకుపైగా జబ్బులకు వైద్యం అందించేలా చర్యలు తీసుకుని గత ప్రభుత్వాలకు సాధ్యంకాని రీతిలో వైద్యరంగంలో సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ కొనియాడారు. మండలంలోని కేతవీరునిపాడు గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఎంపీపీ అరిగెల సుందరమ్మ, సర్పంచ్ నెలకుదిటి శిరీష, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, గోనెల సత్యనారాయణ, నెలకుదిటి మహేష్, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చందర్లపాడులో..

మండలకేంద్రం చందర్లపాడు-3 సచివాలయం పరిధిలోని బబ్బెళ్లపాడులో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ ప్రారంభించారు. సర్పంచ్ మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, కందుల నాగేశ్వరరావు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న పాలన విప్లవాత్మకం

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థలను రూపొందించి విప్లవాత్మక పాలన సాగిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. పట్టణంలోని 20వ వార్డు అనాసాగరంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సంక్షేమ పథకాలు అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల ఇళ్ల ముంగిటనే అందిస్తున్నామన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, అవ్వాతాతలు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి నేనున్నాననే భరోసా కల్పిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనాసాగరం మూడు దశాబ్దాలుగా కనీస అభివృద్ధికి కూడా నోచుకోకపోగా, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో పాలనలో సచివాలయ భవనాలు, ఆర్‌బీకే కేంద్రాలు, అర్బన్ హెల్త్ క్లినిక్, ఓపెన్ జిమ్, కొత్త పైప్‌లైన్ ఏర్పాట్లతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించిన విషయాన్ని ప్రజలంతా గమనించాలని కోరారు. నందిగామ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి తనకు అఖండ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావుకు నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వార్డు కన్వీనర్ కత్రి రవీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు పాములపాటి రమేష్, మెల్లంపూడి లక్ష్మి,, మందా మరియమ్మ, షేక్ జాఫర్, చాపల మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



అనాసాగరం వాసులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

టీడీపీ నాయకుల దౌర్జన్యాలపై ఫిర్యాదు

జగ్గయ్యపేట అర్బన్: ఓటర్ల పరిశీలన ముసుగులో ఇంటింటికి వెళ్తూ ఓటీపీ చెప్పండంటూ ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వైఎస్సార్ సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్ డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ల వివరాలు సేకరిస్తున్న టీడీపీ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక సీఐ కార్యాలయంలో బుధవారం వారు వినతిపత్రం అందజేశారు. జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించడంతోపాటు ఫోన్ నంబర్లు అడుగుతున్నారని వివరించారు. మీ ఫోన్‌కు ఓటీపీ వచ్చింది చెప్పండంటూ ప్రజలను ఇబ్బందిపెడుతున్నారన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై పోలీసు వారు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో బీసీ నాయకులు గంజా హుస్సేన్, దేవరకొండ శ్రీను, పార్టీ యూత్ నాయకులు ఉప్పెల్లి అఖిల్, రామిశెట్టి గోపి, తిరుమలగిరి దేవస్థాన సభ్యుడు శ్రీను ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ప్రభాకర్, భవానీప్రసాద్

ఆడుదాం ఆంధ్రా పోటీలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు డిసెంబర్ 15వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగమల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో కూడా క్రీడలు నిర్వహించేందుకు రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించామన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, పోటీలతోపాటు యోగా, 2కె రన్ మారథాన్ నిర్వహిస్తామన్నారు.15 ఏళ్లు నిండి ఉండి ఆయా పోటీల్లో పాల్గొనదలచినవారు ఆన్‌లైన్ పోర్టల్, టోల్‌ఫ్రీ నంబర్ 1902 ద్వారా డిసెంబర్ 13వతేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన పట్టణ ప్రజలకు సూచించారు.


నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కంచికచర్ల : మండలంలోని కీసర సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను గురువారం నిలిపివేస్తున్నట్లు ఏఈ కృష్ణారావు బుధవారం తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గండేపల్లి, కీసర, పెండ్యాల, వేములపల్లి, ఎస్. అమరవరం గ్రామాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వివరించారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నందిగామ టౌన్: పేదలకు వైద్యం ఖర్చులు భారం కాకూడదనే మంచి మనసుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.9.70లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించటమే కాకుండా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 2600లకు పైగా జబ్బులకు ఉచిత వైద్యమందిస్తున్నారని కొనియాడారు. గడిచిన నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలోని 416మందికి రూ.2.30కోట్లను సీఎం సహాయనిధి ద్వారా అందించినట్లు చెప్పారు. వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, నాయకులు వెలగపూడి వెంకటేశ్వరరావు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, కందుల నాగేశ్వరరావు, చింతా రవీంద్ర, మార్త శ్రీను పాల్గొన్నారు.

శరవేగంగా లూర్థుమాత ఆలయ పునర్నిర్మాణ పనులు



వీరులపాడు:మండలంలోని జమ్మవరం-బోడవాడ విచారణ పరిధిలోని పరిశుద్ధ లూర్థుమాత ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రతి ఆదివారం వందలాది మంది భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు, దివ్య బలిపూజా కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. ప్రధాన రహదారి వెంబడి ఉన్న పరిశుద్ధ లూర్థుమాత ఆలయంలో మేరీ మాత విగ్రహం ఎంతో మహిమ కలదని భక్తుల నమ్మకం. దశాబ్దాల నాటి ఈ లూర్థుమాత ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఈ ఆలయ పునర్నిర్మాణానికి విజయవాడ నేత్రాసన బిషప్ నుంచి రూ.1.60 కోట్లు నిధులు మంజూరు చేశారు. విచారణ పరిధిలోని బోడవాడ, జమ్మవరం, వీ అన్నవరం, వీరులపాడు, వెల్లంకి, గోకరాజుపల్లి గ్రామాల ప్రజలు కూడా విరాళాలు అందజేశారు. ఈ నిధులతో చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. పనులు త్వరితగతిన సాగుతుండటంపై భక్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ప్రతీగడపకు సాధికార యాత్ర ఆహ్వానం

- సాధికార యాత్రపై ముఖ్యనాయకులతో సమావేశం
- సూచనలు చేసిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్

నందిగామ టౌన్: నందిగామలో డిసెంబర్ ఐదో తేదీన జరుగనున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలందరినీ ఆహ్వానిస్తామని ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్ తెలిపారు. సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించి నాలుగు మండలాలకు చెందిన ముఖ్యనాయకులతో స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జగన్‌మోహనరావు, అరుణకుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాధికార యాత్రకు సంబంధించి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని ప్రతిగడపకు వెళ్లి ప్రజలకు ఆహ్వాన పత్రికలు ఇచ్చి కార్యక్రమానికి హాజరుకావాలని కోరాలని సూచించారు. సాధికార యాత్రను విజయవంతం చేసేందుకు అందరూ పనిచేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వ్యవసాయాభివృద్ధి సంస్థ, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్లు మంగునూరు కొండారెడ్డి, షహనాజ్ బేగం, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, మండల, పట్టణ కన్వీనర్లు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ఆవుల రమేష్‌బాబు, కందుల నాగేశ్వరరావు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, చిరుమామిళ్ల చైతన్య కుమార్, వెలగపూడి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తిసౌజన్య పాల్గొన్నారు.

బహిరంగ సభ స్థలం పరిశీలన..

సాధికార యాత్ర బహిరంగసభను గాంధీ సెంటరులో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ అరుణకుమార్ తెలిపారు. బహిరంగసభ స్థలాన్ని పరిశీలించారు. యాత్ర రోజున ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసులకు సూచించారు. ఏసీపీ జనార్దన్ నాయుడు, సీఐ హనీష్, నాయకులు పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులతో ఆర్డీవో సమీక్ష



నందిగామ: స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీవో పి.సాయిబాబు ఎన్నికలకు సంబంధించి సెక్టార్ అధికారులతో బుధవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై, ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లపై చర్చించారు. సమావేశంలో ఏసీపీ జనార్దన్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఇన్‌స్పెక్టర్ హనీష్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.